
# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com


18 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


ఆదివారం 1 డిసెంబరు 2024


## డిసెంబర్ 7 నుండి సీఎం కప్ క్రీడా పోటీలు

మూడు దశల్లో సీఎం కప్ క్రీడా పోటీలు.

- క్రీడా పోటీలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేయాలి






మిగతా 8లో


## డిసెంబర్ 1 నుంచి 9 వరకు నిర్వహించే ప్రజాపాలన విజయోత్సవాలను విజయవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్






మిగతా 5లో


## నూతన కానిస్టేబుళ్లకు దిశా నిర్దేశం చేసిన : పోలీస్ కమిషనర్ అనురాధ




● ప్రాణ రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించాలి ● నిజాయితీతో పని.చేసి పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచాలి ● నిష్పక్షపాతంగా పని చేయాలి ● నిత్యం నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి ● పోలీస్ ఉద్యోగం త్యాగానికి ప్రతీక ● సవాళ్లను ఎదుర్కొని నిలబడాలి ● పోలీస్ ఉద్యోగం అంటే సేవ చేయడమే ● అనవసర ప్రయాణాలకు దూరంగా ఉండాలి ● పోలీస్ శాఖ విలువలను పెంచాలి ● క్రమశిక్షణకు పెద్ద పీట వేయాలి




మిగతా 4లో


## విద్యార్థులు భావిశాస్త్రవేత్తలుగా ఎదగాలి

మెదక్ ఎంపీ రఘునందన్ రావు






మిగతా 5లో


## జిల్లాలో కెనరా బ్యాంక్18వ శాఖను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

- వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని సూచన




మిగతా 4లో

# సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

## సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్



చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల : డిసెంబర్ 1,2 తేదీలలో గజ్వేల్ పట్టణంలో జరిగే సిపిఎం జిల్లా 3వ మహసభలను జయప్రదం చేయాలని సీపీఎం చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్ పిలుపు నిచ్చారు.మహా సభ లను జయప్రదం చేయాలని కోరుతూ ఈ రోజు మండలంలోని శబాష్ గూడెం, నాగపురి, పెద్దరాజుపేట, పోతిరెడ్డిపల్లి, కడవేరుగు తదితర గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి, కరపత్రాలు అవిష్కరణ చేసిన ఆనంతరం. అరుణ్ మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాల నుండి జిల్లాలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజల కోసం నిర్వహించిన ప్రజా ఉద్యమాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలపై జరిగిన పోరాటాలను స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను డిసెంబర్ 1,2 తేదీలలో గజ్వేల్ పట్టణంలో జరిగే సిపిఎం జిల్లా మహాసభలలో చర్చించనున్నారని ఆయన తెలిపారు, కేంద్రంలో ఉన్న బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం ప్రపంచీకరణ సరళీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేస్తుందని విమర్శించారు ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని ప్రైవేటు బాలాజీ కంపెనీలకు అప్పనంగా అప్పజెప్పుతోందని మండిపడ్డారు మరోవైపు మత విద్వేషాలను రెచ్చగొడుతూ దేశంలో మత ఘర్షణలు సృష్టిస్తూ ప్రజల ఐక్యతకు విగాథం కలిగిస్తుందని తీవ్రంగా ధ్వజమెత్తారు.క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను గుర్తించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక ప్రజా ఉద్యమాలను రూపకల్పన చేసేందుకు మహాసభలు జరగబోతున్నాయని పేర్కొన్నారు, ఈ మహాసభల్లో జిల్లా సమగ్రా భివృద్ధికి పలు తీర్మానాలు చేయనున్నట్లు ఆయన తెలిపారు, సిపిఎం జిల్లా మహాసభల జయప్రదానికీ జిల్లాలోని , కార్మిక, కర్షక, విద్యార్థి ని, విద్యార్థులు, మేదావులు, అందరు ,అన్ని వర్గాల ప్రజలు పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు నాగపూరి కనకయ్య,మోకు ఇంద్రం, పార్టీ సీనియర్ నాయకుల మొకు దేవేందర్ రెడ్డీ,పార్టీ వివిధ గ్రామాల శాఖ కార్యదర్శులు డండ్ల రమేష్, గందాళ బాలు, దాసరి కనకయ్య, బొడ్డు ప్రకాష్, బండకింది సంపత్, కొమురయ్య, గర్నేపల్లి చెంద్రం, కత్తుల నర్సింహారెడ్డి, నర్సింహులు, జిడాల చంద్రయ్య, మర్యల సత్తయ్య, ఆరుట్ల మల్లేశం, పొనుగోటి శ్రీనివాస్ రెడ్డీ, సీఐటీయూ నాయకులు శ్వమైర్, రవి, కనకయ్య,రాజు, సత్తయ్య , రాములు, సురేష్ గోపి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో పల్లెలో గడప గడపకు చేరిన అభివృద్ధి సంక్షేమ పథకాలు

## తెలంగాణ సాంస్కృతిక సారథి టీం లీడర్ సిద్దులు




రామాయంపేట మేజర్ న్యూస్ : శనివారం నిజాంపేట మండలం రాంపూర్ ,జడ్చర్ల తండా ,నార్లాపూర్ గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక సారధి ప్రజా పాలన కళాయాత్ర చేరుకోవడం జరిగింది. ప్రజా పాలన ఏడాది పూర్తి చేసు కుంటున్న సందర్భంగా ప్రభుత్వ విజయాలు ప్రజలకు వివరించేందుకు ప్రజాపాలన విజయోత్సవ కళా యాత్రను ప్రారంభించినట్లు టీం లీడర్ సిద్దులు తెలిపారు. సమాచార పౌర సంబంధాల శాఖ, సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజపాలన కళాయాత్ర. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ సాంస్కృతిక సారథి టీం లీడర్ సిద్దులు పాల్గొని మాట్లాడుతూ, తెలంగాణ ప్రజా పాలనలో పల్లెలోని గడపగడపకు అభివృద్ధి సంక్షేమ పథకాలు చేరాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి రైతులు పంట పెట్టుబడికి తీసుకున్న రైతుల రుణాలు రెండు లక్షలలోపు రుణాలు మాఫీ చేసిందని, రైతును రాజును చేసే దిశగా తెలం గాణ ప్రభుత్వం అడుగులు వేస్తూ రైతులకు అండ దండగా ఉంటుందని అన్నారు. వ్యవసాయ రంగంలో నూతన పద్ధతులు తీసుకొచ్చి రైతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందేటువంటి యాంత్రికరణ పద్ధతులు తీసుకొచ్చిందని అన్నారు. మహిళలను కోటీశ్వరులుగా చేయటం కోసం కోటి మంది మహిళలను సెలెక్ట్ చేసి స్వయంకృషితో ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం వడ్డీ లేని రుణాలు ఇస్తూ కుటీర పరిశ్రమలు నిర్వహించి మహిళా సంఘాలకు స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం ఆర్థికంగా అండగా ఉంటుందని అన్నారు. పేద విద్యార్థులకు విద్యనందించడం కోసం రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మించి, గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలను సైతం ఏర్పాటు చేసిందని అన్నారు. ఆరోగ్యశ్రీని పది లక్షల రూపాయలకు పెంచి పేదవారికి వైద్యం అందుబాటులో ఉండే విధంగా తీర్చిదిద్దిందని అన్నారు. దూర ప్రయాణాలు చేసే మహిళ లోకానికి అందరిని కూడా బస్ చార్జీల భారం ఉండకూడదని ఫ్రీ బస్సు ప్రయాణం మహిళలు చేసే విధంగా మహాలక్ష్మి పథకాన్ని తీసుకురావడం జరిగింది అని అన్నారు. ప్రభుత్వం అందించే ఇంత మంచి సంక్షేమ పథకాలను ప్రజలంతా కూడా ఆదరించాలని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి టీం లీడర్ సిద్ధులు, కారంగుల మాధవి , శివొల్ల కృష్ణ, జింక దేవదాసు, . సందుర్ల శేఖర్, ఆస రామారావు, బిట్లఎల్లయ్య . టెక్మాల్ విజయ లక్ష్మి, తుమ్మల ఎల్లయ్య కమ్మరి నరసయ్య,రమేష్,లింగం మహిళా సంఘాలు, గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# AISFఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యా సంస్థల బంద్

### ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల్ల నరేష్



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల :- ప్రభుత్వ పాఠశాలలో హాస్టల్లో నాణ్యమైన భోజనం అందించాలి.అదేవిధంగ విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని.ఫుడ్ పాయిజన్ కు గురైన విద్యార్థులకు అదేవిధంగా మరణించిన విద్యార్థులకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ. అఖిల భారత విద్యార్థి సమాఖ్య %ూ×ూఖీ% తెలంగాణ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల బంద్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల్ల నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టల్ మరియు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ హాస్టల్లో నాణ్యమైన భోజనం లేకపోవడం మరియు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా కలుషిత ఆహారాన్ని తినడం వల్ల అనేక మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ గురై పదుల సంఖ్యలో విద్యార్థులు మరణించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని ఆయన విమర్శించారు.ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యత లేకపోవడం వల్ల అదే విధంగా సాంఘిక సంక్షేమ పాఠశాలలు కళాశాలలు హాస్టల్లో సరైన వసతులు లేక ఆరుబయటే వండుతుంటే ఆహారం కలుస్తాం అవుతుందని వెంటనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హాస్టల్లో పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి నాణ్యమైన భోజనాన్ని అందించి విద్యార్థుల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని తెలిపారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకొని ఫుడ్ పాయి-ంజన్ కు గురై మరణించిన విద్యార్థులకు వారి కుటుంబాలకు న్యాయం చేసి ప్రభుత్వ పాఠశాలలు హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు ఈ బందులో భాగంగా చేర్యాల ప్రభుత్వ పాఠశాలలను మరియు మద్దూరు మండలంలోని నర్సాయిపల్లి గాగిలాపూర్ తదితర గ్రామాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా బంద్ నిర్వహించామని తెలియజేశారు ఈ బంధు కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పౌరుల హక్కులకు విఘాతం కలిగిస్తే చర్యలు




మద్దూర్ మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగం పౌరులకు ప్రసాదించిన హక్కులకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు మద్దూరు ఏఎస్ఐ విజయ్ కుమార్ అన్నారు. మద్దూరు మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ పౌర హక్కులకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరు అంటరానితనం నిషేధించాలని కులమత భేదాలు లేకుండా చూడాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆర్ ఐ రమేష్ గ్రామ రెవెన్యూ ఇంచార్జి పి వెంకటేశం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి



మద్దూర్/మేజర్ న్యూస్ : డిసెంబరు ఒకటి రెండవ తేదీలలో జరిగే సిపిఎం పార్టీ మూడవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మద్దూరు మండల కార్యదర్శి ఎండి షఫీ అన్నారు. శనివారం వల్లంపట్ల, వంగపల్లి, రేబర్తి గ్రామాలలో పార్టీ నాయకులతో హమాలీ కార్మికులతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ ఒకటి రెండవ తేదీలలో జరిగే సిపిఎం పార్టీ మూడవ జిల్లా మహాసభలకు పార్టీ నాయకులు కార్యకర్తలు కార్మికులు కర్షకులు భారీ సంఖ్యలో తరలివచ్చి మహాసభలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు నారదాసు కనకయ్య, వల్లంపట్ల సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి వేల్పుల విజయ్ కుమార్, పార్టీ నాయకులు హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేద కుటుంబాలకు వరం

### తాజా మాజీ సర్పంచ్ పుల్లోజు కిరణ్ కుమార్



కుకునూర్ పల్లి, మేజర్ న్యూస్: సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ నిరుపేద కుటుంబాలకు వరం మాజీ మంత్రి హరీష్ రావు సహాయ సహకారాలతో మంజూరైనట్లు తాజా మాజీ సర్పంచ్ పుల్లోజు కిరణ్ కుమార్ అన్నారు.మండల పరిధిలోని మంగోలు గ్రామానికి చెందిన శ్రీరామ్ లచ్చవ్వ గతంలో అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ 41.000 రూ. చెక్కు శ్రీరామ్ లచ్చవ్వ శనివారం కిరణ్ కుమార్ అందజేశారు.ఈకార్యక్రమంలో లగిశెట్టి కనకయ్య ముష్టిం సాయిబాబా గౌడ్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లోని గడపగడపకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు,

## తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడు సిద్ధు. ప్రజా పాలనపై కళాబృందంచే అవగాహన



రామాయంపేట, మేజర్ న్యూస్ : ప్రజా పాలనలో పల్లెల్లోని గడపగడపకు అభివృద్ధి సంక్షేమ పథకాలు చేరాయని కళాకారుడు సిద్ధులు పేర్కొన్నారు. ప్రజాపాలన ఏడాది పూర్తిచేసుకుంటున్న సందర్భంగా నిజాంపేట మండల పరిధిలోని రాంపూర్, జడ్ చెరువు తాండ, నార్లాపూర్ గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం రోజున కళాజాత యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులు పంట పెట్టుబడికి తీసుకున్నా రుణాలు రెండు లక్షల లోపు మాఫీ చేసిందని, రైతును రాజు చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తూ రైతులకు అండగా ఉంటుందన్నారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో నూతన పద్ధతులు తీసుకొచ్చి రైతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందేటటువంటి యాంత్రికరణ పద్ధతులను తీసుకువచ్చిందని తెలిపారు. అలాగే మహిళలను కోటీశ్వరులుగా చేయడం కోసం కోటి మంది మహిళలను సెలెక్ట్ చేసి స్వయంకృషితో ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం వడ్డీ లేని రుణాలు ఇస్తూ కుటీర పరిశ్రమల నిర్వహించి మహిళా సంఘాలకు స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం ఆర్థికంగా అండగా ఉంటుందని అన్నారు. అదేవిధంగా పేద విద్యార్థులకు విద్యానందించడం కోసం రెసిడెన్షియల్ స్కూల్ ను నిర్మించి గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలను సైతం ఏర్పాటు చేసిందన్నారు. అలాగే నీరు పేదల ఆరోగ్యం కోసం 10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీని పెంచి పేదవారికి వైద్యం అందుబాటులో ఉండేలా తీర్చిదిద్దింది అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా దూర ప్రయాణాలు చేసే మహిళలు చార్జీలు భారం కాకూడదని ఫ్రీ బస్సును ప్రారంభించి మహిళలకు గుర్తించిందని తమ ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కారంగుల మాధవి, శివొల్ల కృష్ణ, జింక దేవదాసు, సందుర్ల శేఖర్, ఆస రామారావు, బిట్లఎల్లయ్య, టెక్మాల్ విజయ లక్ష్మి, తుమ్మల ఎల్లయ్య కమ్మరి నరసయ్య,రమేష్,లింగం మహిళా సంఘాలు, గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటం

**-ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంగెం మధు**

**-పాఠశాలల బంద్ విజయవంతం**



బెజ్జంకి,సూర్యన్యూస్: ప్రభుత్వం గురుకుల,కేజీబీవీపీ,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతుందని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంగెం మధు ఆరోపించారు. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ వల్ల విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్న ప్రభుత్వం స్పందించకపోవడానికి నిరసనగా శుక్రవారం మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల బంద్ ను నిర్వహించారు.ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యను పరిరక్షిస్తామని,గురుకులాలకు మెరుగైన వసతులు కల్పిస్తామని ప్రగల్భాలు పలికి ఇప్పుడు గురుకులాల్లో విద్యార్థుల ప్రాణాలతో చెలగాట మాడుతుందని కనీస వసతులు కరువై నాసిరకం భోజనంతో విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్న పట్టింపులేదని ఇది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆరోపించారు.ఇప్పటికైనా ప్రభుత్వం అలసత్వం వీడి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టి.మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపట్టి ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు బోనగిరి రూపేష్, అక్షయ్,బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# నేటి చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## జిల్లా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ మద్దెల నర్సింలు

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : నేడు హైదరాబాద్ లో తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ మద్దెల నర్సింలు శనివారం రోజున జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ అన్నారు .ప్రజాస్వామ్య విలువలను కాపాడే దశలో ముందు ఉన్న మాలలని కించపరుస్తూ భారత రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న వర్గీకరణ అంశాన్ని వ్యతిరేకిస్తూ దళితుల హక్కుల కోసం నిరంతరం నిస్వార్ధ ఉద్యమాలతో ముందుకు సాగుతున్న మాల జాతి బిడ్డలు అందరు తరలి రావాలని పిలుపునిచ్చారు. మనువాద పార్టీల నోరు మూయించాలన్నారు.నేడు జరిగే మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాల్సిన అవసరం ప్రతి ఒక్క మాల బిడ్డపై ఉందన్నారు. మాల జనాభా ఈ రాష్ట్రంలో తక్కువ ఉంది అంటూ దుష్ప్రచారం చేస్తున్న అవివేకుల కళ్ళు తెరిపి%శీ%చవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.హైదరాబాదు నగరాన్ని నీలిమయం చేసే విధంగా ప్రతి మాల జాతి బిడ్డ తమ తమ గ్రామాల నుండి భారీ ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయడమే కాకుండా కళ్ళు మూసుకుపోయి మాట్లాడుతున్న మనువాద పార్టీల బానిస కుక్కలకు బుద్ధి చెప్పాలన్నారు.విద్యార్థులు, యువతి యువకులు, ఉద్యోగులు, మేధావులు, కవులు కళాకారులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాల కుల బాంధవులు



మాలల సింహ గర్జనతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కళ్ళు తెరిపిద్దామన్నారు.

# నేటి మాలల సింహగర్జన సభను విజయవంతం చేయండి

## -మాల మహానాడు మండలాధ్యక్షుడు

### సంగెం రూపేష్

బెజ్జంకి,సూర్యన్యూస్: నేడు హైదరాబాదులో జరగనున్న మాలల సింహగర్జన సభకు మండలంలోని మాలలు ప్రతి ఒక్కరూ తరలివచ్చి సభ విజయవంతానికి కృషి చేయాలని మాల మహానాడు మండలాధ్యక్షుడు సంగెం రూపేష్ శనివారం ఒక ప్రకటనలో కోరారు.మాలల జాతి గుర్తింపు,ఆత్మగౌరవం కోసం పోరాటం చేస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగాలు వారికే వస్తున్నాయని వేరే కులాల వారు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



## బాధిత కుటుంబానికి రెండు లక్షల 50 వేల ఎల్ఓసి అందజేసిన నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి




దుబ్బాక ఆర్ సి సూర్య మేజర్ న్యూస్: అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన బుచ్చగారి చంద్రశేఖర్ ఆపరేషన్ గురించి రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని బాధితుని భార్య బుచ్చగారి మౌనికకు ఎల్ ఓ సి అందజేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకట స్వామి గౌడ్ తాజా మాజీ సర్పంచ్ పోతారం అనసూయ ప్రతాప్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం గాంధారి నరేందర్ రెడ్డి తొగుట మండల అధ్యక్షుడు అక్కం స్వామి మమ్ము గౌడ్ జీడిపల్లి రమేష్ తేజ రంగమయిన రాజు బుచ్చగారి రాములు, జుట్టు నవీన్ రేపాక మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలాన్ని పూర్తిస్థాయి మండలంగా ఏర్పడడానికి కృషిచేసిన నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.



దుబ్బాక ఆర్ సి సూర్య మేజర్ న్యూస్:నియోజక వర్గంలోని అక్బర్ పేట భూంపల్లి మండలాన్ని పూర్తిస్థాయి మండలంగా ఏర్పడడానికి కృషిచేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాద్ కొంపల్లి లోని వారి నివాసంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకట స్వామి గౌడ్ బేగంపేట తాజా మాజీ సర్పంచ్ అనసూయ ప్రతాప్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం గాంధారి నరేందర్ రెడ్డి అనంతుల శ్రీనివాస్ తొగుట మండల అధ్యక్షుడు అక్కం స్వామి మద్దెల స్వామి కడదూరి నరేందర్ రెడ్డి శ్రీరామ్ నరేందర్ సాయి తేజ గౌడ్ మమ్ము గౌడ్ జీడిపల్లి రమేష్ తేజ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆలయంలో చోరీ




చేర్యాల మేజర్ : చేర్యాల మండలంలోని కడవేరుగు గ్రామ సమీపంలో గల దుర్గమ్మ ఆలయంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడినట్టు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. దేవాలయం గేట్ తాళాలు పగులగొట్టి హుండీని ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. ఈ యొక్క హుండీని సుమారు రెండు సంవత్సరాలనుండి లెక్కింపు చేయలేదన్నారు. హుండీలో సుమారుగా 50000/-రూపాయలు, అమ్మవారికి సమర్పించన కానుకలు ఉండవచ్చని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సంఘటనపై ఆలయ కమిటీ నిర్వాహకులు స్థానిక చేర్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# నూతన కానిస్టేబుళ్లకు దిశా నిర్దేశం చేసిన పోలీస్ కమిషనర్ అనురాధ

● ప్రాణ రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించాలి ● నిజాయితీతో పని.చేసి పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచాలి
● నిష్పక్షపాతంగా పని చేయాలి ● నిత్యం నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి ● పోలీస్ ఉద్యోగం త్యాగానికి ప్రతీక
● సవాళ్లను ఎదుర్కొని నిలబడాలి ● పోలీస్ ఉద్యోగం అంటే సేవ చేయడమే ● అనవసర ప్రయాణాలకు దూరంగా ఉండాలి
● పోలిస్ శాఖ విలువలను పెంచాలి ● క్రమశిక్షణకు పెద్ద పీట వేయాలి

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: 9 నెలలు శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకుని వచ్చిన ప్రొభిషనరీ కానిస్టేబుళ్లు 172 మందిని సిపి అనురాధ శనివారం రోజున అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో క్రమశిక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. మనిషి జీవితం క్రమశిక్షణపై ఆధారపడి ఉందన్నారు. కాంపిటేషన్ ఉన్న




సమయంలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం గర్వకారణమన్నారు.కష్టపడి సాధించిన ఉద్యోగానికి సార్ధకత తీసుకొని రావాలన్నారు. ఎంత ఉత్సవంగా ఉన్నారో రిటైర్మెంట్ వరకు కూడా ఇదే ఉత్సవంగా విధులు నిర్వహించాలన్నారు .డిపార్ట్మెంట్లో ఎంతో టెక్నాలజీ అభివృద్ధి చెందిందని రాబోవు కాలంలో మరింత టెక్నాలజీ వస్తుందని ఏరోజుకారోజు టెక్నాలజీ అందిపుచ్చుకోవాలని తెలిపారు. ప్రతిరోజు నూతన చట్టాల గురించి చదువుకోవాలని తెలిపారు. యూనిఫామ్ యొక్క విలువను పెంచాలని తెలిపారు . ప్రవర్తన మంచితనము ముందుకు నడిపిస్తాయన్నారు.యూనిఫామ్ లో ఉండి ఏ ఒక్కరూ చెడుగా ప్రవర్తించిన మొత్తం డిపార్ట్మెంట్ పేరు చెడ్డపేరు వస్తుందన్నారు. ఒక కుటుంబ సభ్యుల్లాగా పోలీస్ కుటుంబం లాగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ డిపార్ట్మెంట్ విలువను పెంచాలని తెలిపారు .ఫంక్షనల్ వర్టికల్ వారిగా విధులు నిర్వహించాలని సూచించారు.మెన్, ఉమెన్ అని తేడా లేకుండా విధులు నిర్వహించాలని తెలిపారు .వచ్చే జీతం డబ్బులను జాగ్రత్తగా వాడుకుంటూ కుటుంబ అవసరాలు తీర్చుకోవాలని తెలిపారు. ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కావద్దని తెలిపారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివించి ఉద్యోగం వచ్చేంతవరకు తోడుగా నిలిచారు , వారికి తోడుగా నిలవాలని తెలిపారు.విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేయాలనీ, పోలీసు స్టేషన్ కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలన్నారు.విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వం చూపిన, శాఖ పరమైన చర్యలుంటాయన్నారు.అధికారులతోనూ, సహచర కానిస్టేబుల్స్ తో మర్యాదగా నడుచుకోవాలని సూచించారు.మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలని తెలిపారు. ఆరోగ్య పరిరక్షణ గురించి ప్రతిరోజు సమయం దొరికినప్పుడల్లా రన్నింగ్, వాకింగ్, జాగింగ్, స్విమ్మింగ్, యోగా, చేస్తూ ఉండాలని తెలిపారు. ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.సిబ్బంది అందరు తమకు కేటాయించిన హెడ్ క్వార్టర్ నందు అందుబాటులో ఉండాలని, అనవసర ప్రయాణాలకు దూరంగా ఉండాలని సూచించారు.అధికారుల



ఆదేశాలను పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. పోలీసు ఉద్యోగం అంటే అధికారం కాదని సేవ చేయడము ముఖ్యమని తెలిపారు . పోలీస్ ఉద్యోగం అంటేనే త్యాగానికి ప్రతీక అన్నారు. ఉద్యోగంలో నిత్యం అనేక సవాళ్లు ఎదురవుతాయని , వాటిని ఎదుర్కొని పరిష్కరించేందుకు ఎల్లపుడు సిద్ధంగా ఉండాలన్నారు.నిత్యం నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించడం గొప్ప అవకాశంగా భావించాలన్నారు. నిష్పక్షపాతంగా నిజాయితితో పనిచేసి పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచాలన్నారు. ప్రజల ధన,మాన, ప్రాణ రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించాలన్నారు. తొమ్మిది నెలల ప్రాథమిక శిక్షణను పూర్తి చేసుకొని, పూర్తి స్థాయి కానిస్టేబుల్స్ గా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్లో రిపోర్ట్ చేసిన ప్రొబిషనరీ కానిస్టేబుళ్లు 81-సివిల్, 91-ఎఆర్ కానిస్టేబుల్స్ కు సూచించారు. ఈ సమావేశంలో ఏఆర్ అడిషనల్ డీసీపీలు రాంచంద్రరావు, సుభాష్ చంద్రబోస్, ఏఓ యాదమ్మ, ఎస్బి ఇన్స్పెక్టర్లు కిరణ్, శ్రీధర్ గౌడ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పూర్ణ చందర్, విష్ణు ప్రసాద్, సూపరిండెంట్లు మహమ్మద్ ఫయాజుద్దీన్, మహమ్మద్ అబ్దుల్ ఆజాద్, అలీషానిమ్మల. పోలీస్ అధికారులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక దారుఢ్యం

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## అమీన్ పూర్‌లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

అమీన్ పూర్ మేజర్ న్యూస్ : క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఉన్నారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ మండే మార్కెట్లో





పండు టీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీజన్ 8 రాష్ట్ర స్థాయి మ్యాట్ కబడ్డీ పోటీలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 8 సంవత్సరాలుగా అమీన్ పూర్ వేదికగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. విద్యార్థి దశ నుండే క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలన్నారు. స్వతహాగా క్రీడలు అంటే తనకు ఇష్టమని, కబడ్డీ అంటే అమిత ఆసక్తి అన్నారు. నియోజకవర్గ పరిధిలో క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. కబడ్డీ పోటీలకు రెండు లక్షల రూపాయల సొంత నిధులను అందజేశారు. భవిష్యత్తులోనూ సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. రెండు రోజులపాటు జరగనున్న పోటీలలో 60 జట్లు పాల్గొంటున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ ఎంపీపీ దేవానంద్, జాతీయ కబడ్డీ క్రీడాకారుడు శ్రీనివాస్ రెడ్డి, కబడ్డీ సంఘం ప్రతినిధి ఎల్లయ్య, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## కార్తీక ఉత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్స్ సింధు ఆదర్శ రెడ్డి

రామచంద్రపురం మేజర్ న్యూస్ : భారతి నగర్ డివిజన్ ఎల్.ఐ.జి కాలనీ లో గల కమ్యూనిటీ హాల్ లోకకళ్యాణార్థం నిర్వహిసున్నటువంటి కార్తికోత్సవ కార్యక్రమంలో భాగంగా శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణ మహోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి దంపతులు.అనంతరం వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం సందర్భంగా నిర్వహించే ఈ



కర్తికోత్సవ కార్యక్రమం లో భాగంగా 30వ తేదిన శివపార్వతుల కళ్యాణం,డిసెంబర్ 01 తేదిన సామూహిక సత్యనారాయణ వ్రతము జరుగును,కనుక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ భగవంతుని కృపకు పాత్రులు కాగలరు అని కార్తికోత్సవ నిర్వహణ కమిటీ తెలిపారు.

# జిల్లాలో కెనరా బ్యాంక్18వ శాఖను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

## - వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని సూచన

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి బై పాస్ వద్ద కెనరా బ్యాంకు తన 18వ శాఖను బ్యాంకు ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకులు రైతులకు, ఎం ఎస్ ఎం ఈ, ఉపాధి, అన్ని ప్రాధాన్యత రంగాలకు ఎటువంటి అడ్డంకులు కల్పించకుండా ఖాతాదారులకు విరివిగా రుణాలు అందించాలని బ్యాంకు అధికారులను కోరారు. ఈ సందర్భముగా కెనరా బ్యాంకు వారు సి ఎస్ ఆర్ ఫండ్ ద్వారా పోతిరెడ్డి పల్లి జెడ్ పి హెచ్ స్కూల్ వారికీ నలభై నాలుగువేల ఏడువందల ఏడు రూపాయలు వెచ్చించి సౌండ్ సిస్టం ను అందించారు . ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ బి శ్రీనివాస్ , జిల్లాలీడ్



బ్యాంక్ మేనేజర్ గోపాల్ రెడ్డి, బ్యాంక్ సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయికి ఎంపికైన రజిత



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి... మనము వృధాగా పడేసే వరీ పొట్టు100 గ్రామ్, కొబ్బరి పీచు పొట్టు10 గ్రామ్, పిస్తా పట్టు50 గ్రామ్ తుమ్మ బంక100 గ్రామ్,కార్న్ ఫ్లోర్ పౌడర్25 గ్రామ్ సాబ్దానికి గింజల పౌడర్,నీరు వీటిని కొంత నిష్పత్తిలో తీసుకొని మిశ్రమం లాగా తయారు చేయాలి. వీటిని ఒక గ్లాస్ ఆకారంలోఅమర్చి 170 డిగ్రీస్ వద్ద మైక్రోఓవెన్ లో 15



నిమిషాలలో ఉంచితే మనకి నేచురల్ కప్ తయారవుతుంది. మనం వేడి వేడి నీటిని తాగవచ్చు కాఫీ టీ తాగవచ్చు సూప్స్ తాగవచ్చు దీన్ని వాడిన తర్వాత మళ్లీ నేచురల్ డిస్పోజబుల్ కప్స్ ని ఎరువుగా వాడుకోవచ్చు. దీనివల్ల మనం ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు మనం పర్యావరణానికి కూడా మేలు



జరుగుతుంది. దీనివల్ల మనకు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. దాదాపుగా ప్రపంచంలో 250 బిలియన్ కప్స్ తయారవుతున్నాయి. రోజూ కోటి మంది పైగా టీని తాగుతున్నారు. పేపర్స్ కప్స్ ని రీసైక్లింగ్ చేయలేం కాబట్టి ఈ నేచురల్ కప్స్ ద్వారా మనము మన పర్యావరణానికి మేలు చేయగలిగిన వాళ్ళము అవుతాము.

# డిసెంబర్ 1 నుంచి 9 వరకు నిర్వహించే ప్రజాపాలన విజయోత్సవాలను విజయవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని శనివారం అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు సంబంధిత వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు,మండల, గ్రామ ప్రత్యేక అధికారులతో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల నిర్వహణ కార్యక్రమాన్ని సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్లి మాట్లాడుతూ.. డిసెంబర్ 1 నుంచి 9 వరకు నిర్వహించే ప్రజాపాలన ,ప్రజా విజయోత్సవాల్లో భాగంగా అన్ని మండల కార్యాలయాల్లో ప్రభుత్వ లోగో ఏర్పాటు చేసుకోవాలని, అన్ని కార్యాలయాలు పరిశుభ్రత పాటించాలని, విద్యుత్ దీపాలతో అలంకరించాలని, ఆయా శాఖల వారీగా విజయ గాధలను ఇవ్వాలని సూచించారు. డిసెంబర్ 7, 8, 9వ తేదీల్లో గ్రామ స్థాయిలో, 10 నుంచి 11వ తేదీల మండల స్థాయిలో, 16–21 వరకు జిల్లా స్థాయిలో సీఎం కప్ ఆటల పోటీలు నిర్వహించాలని, ఆ తదుపరి నెగ్గిన ఆటగాళ్లను రాష్ట్ర స్థాయికి పంపించాలని, ఈ మేరకు పాఠశాలల పీఈటీల



సహకారంతో ఈ పోటీలను విజయవంతం చేయాలని సూచించారు.కార్యక్రమాలు నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నాగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా వైద్యాధికారి శ్రీరామ్, జిల్లా విద్యాధికారి రాధా కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు భావిశాస్త్రవేత్తలుగా ఎదగాలి

## మెదక్ ఎంపీ రఘునందన్ రావు



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...విద్యార్థులు చిన్నప్పటినుండి సైన్స్ పై దృష్టి కేంద్రీకరించి భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సూచించారు. మెదక్ పట్టణంలో రెండు రోజులపాటు నిర్వహించిన ఇన్స్పైర్ మరియు వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు సమావేశానికి శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటితరుణంలో ప్లాస్టిక్ వాడకం విపరీతంగా పెరిగిందని దాని మూలంగా రకరకాల అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని వాటిని అరికట్టడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిందిగా ఆయన సూచించారు. అంతేకాకుండా ప్లాస్టిక్ తానే ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలని అన్నారు. ఈ మధ్యకాలంలో వాయు కాలుష్యం సైతం విపరీతంగా పెరుగుతుందని దీంతో ప్రజలు రోగాల బారిన ఆకాశం ఉంటుందని వీటిని నివారణపై సైతం దృష్టి కేంద్రకరించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఏదేమైనా ఇన్స్పైర్ కార్యక్రమం వల్ల విద్యార్థులకు సైన్స్ పరంగా ఎంతో లబ్ధి చేకూరుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులను ఆయన అభినందించారు.
ముగింపు కార్యక్రమంలో గౌరవ మెదక్ జిల్లా విద్యాధి కారి అధికారి , ప్రొఫెసర్ రాధాకిషన్ రావు జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి ఏ ఎమ్ ఓ సుదర్శన్ మూర్తి, పరీక్షల విభాగం. ఆఫీసర్ రామేశ్వర్ ప్రసాద్, ఎంఈఓ నీలకంఠంజిల్లాలోని మండల విద్యాధికారులు ,నోడల్ ఆఫీసర్లు, మరియు అన్ని ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు 16 కమిటీల సభ్యులు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు మరియు గైడ్ టీచర్లు సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# దుబ్బాక పోలీస్ స్టేషన్ సందర్శించిన పోలీస్ కమిషనర్

## డాక్టర్ బి అనూరాధ ఐపిఎస్

- బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు
- గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలను ఉక్కు పాదంతో అణచి వేయాలి
- పిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడాలి
- ఇసుక జూదం పిడి ఎస్ రైస్ అక్రమ రవాణా పై ప్రత్యేక నిఘా పెట్టాలి
- సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి
- సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం కృషి చేయాలన్నారు



దుబ్బాక ఆర్ సి సూర్య మేజర్ న్యూస్: గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల రహిత జిల్లాగా తిర్చి దిద్దలని ప్రతి ఒక్కరు కంకణ కంకణ బద్దులై విధులు నిర్వహించాలని సిద్ధిపేట జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనూరాధ ఐపిఎస్ అధికారిణి అన్నారు. విధి నిర్వహణలో పోలీసులు అంకితభావంతో పనిచేయాలని పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదతో మాట్లాడి వారి సమస్యను పరిష్కరించే విధంగాచూడాలన్నారు. దుబ్బాక పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించారు. అనంతరం పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను సీజ్ చేసిన వాహనాలను పోలీస్ సిబ్బంది కిట్ ఆర్టికల్ ను పరిశీలించి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో వివిధ కేసులలో ఉన్న వాహనాలు యొక్క అడ్రస్ తెలుసుకుని సంబంధిత యజమానులకు నెల రోజుల లోపు అప్పగించాలని ఎస్సై కి సూచించారు. ఇసుక జూదం పిడిఎస్ రైస్ అక్రమ రవాణా జరగకుండా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలన్నారు. ఫిర్యాదు దారులు ఇచ్చిన కేసులను పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తు దారునికి రిసిప్ట్ ఇవ్వాలని రిసెప్షన్ కు సూచించారు. అంకితభావంతో విధులు నిర్వహించాలని పోలీస్ సిబ్బంది కూడా ఆరోగ్యపరంగా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. స్కూల్ కాలేజీ బస్టాండ్ల వద్ద పటిష్టమైన నిఘాఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో పట్టణాల్లో పనిచేయని సీసీ కెమెరా గురించి సంబంధిత వ్యాపారాలు ప్రజాప్రతినిధులు కలిసి నేను సైతం అనే కార్యక్రమం ద్వారా సీసీ కెమెరా ఏర్పాట్లు చేసే విధంగా కృషి చేయాలన్నారు. చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై ప్రత్యేక ఏర్పాటు చేసి సమూలంగా నిర్మూలించాలని తెలిపారు. పాత నేరస్థుల పైన కేడీలు డీసీలు సస్పెక్ట్ తనిఖీ చేసి వారిపై నిఘా ఉంచాలని తెలిపారు. పోలీస్ సిబ్బంది సాయం దొరికినప్పుడల్లా వాకింగ్ లేదా రన్నింగ్ యోగా చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు కలిగే పర్యవసానాల గురించి స్కూల్ కాలేజీలలో అవగాహన



కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రజలకు ప్రత్యేక అవగాహన కల్పించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు అమ్మేవారిపై సేవించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు. మండల కేంద్రంలో పట్టణంలో అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ సిబ్బంది తరచూ గ్రామాలను సందర్శించి ప్రజల యొక్క సాధక బాధకాలను తెలుసుకొని ఇన్ఫర్మేషన్ వ్యవస్థను అడిషనల్ చేసుకోవాలన్నారు. ప్రజల లక్షల కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఇతర చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. మహిళల రక్షణకు పెద్దపీట వేయాలని సూచించారు. మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరగా డిస్పోజల్ చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ రికార్డ్స్ తనిఖీ చేసి ప్రతి రికార్డు ఎప్పటికప్పుడు అప్డేట్ ఉండే విధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఏసిపి మధు దుబ్బాక సీఐ శ్రీనివాస్ స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్ సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ కోర్టు లైజనింగ్ ఇన్స్పెక్టర్ కమలాకర్ దుబ్బాక ఎస్సై గంగరాజు సిసి నితిన్ రెడ్డి ఏఎస్ఐ నందాని హెడ్ కానిస్టేబుళ్లు శ్రీనివాస్ హరి సింగ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి : సిపి అనురాధ



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: ప్రొబిషనరీ ఎస్ఐ లు మానస, రేణుక,నవీన్,సౌజన్య, సమత ఉద్యోగం సాధించి విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకుని శనివారం రోజున సిపి అనురాధ ను కలిసి పూల మొక్కను అందజేశారు.శిక్షణను పూర్తి చేసుకొని నూతనంగా జిల్లాకు వచ్చిన 5 గురు ఎస్సై లను సిపి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక నెల రోజుల శిక్షణ గురించి జిల్లా పరిధిలోని దుబ్బాక, అక్కన్నపేట, దౌల్తాబాద్, మద్దూర్, జగదేవపూర్ పోలీస్ స్టేషన్లకు కేటాయించడం జరిగిందన్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని, నీతి నిజాయితీగా విధులు నిర్వహించి డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని తెలిపారు .విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించవద్దన్నారు. అలసత్వం వహించే వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# సైన్స్ ఫెయిర్ లో జిల్లా స్థాయిలో రెండవ స్థానం



రామాయంపేట మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా స్థాయి–ంలో జరిగిన సైన్స్ ఫెయిర్ లో రామాయంపేట పట్టణానికి చెందిన అంజని ప్రసాద అనే విద్యార్థి ద్వితీయ స్థానంలో నిలిచారు. జిల్లాస్థాయిలో ఇన్స్పైర్ అండ్ సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించార . రామాయంపేట మండలం కోమటిపల్లి గ్రామంలో గల తెలంగాణ మోడల్ స్కూల్లో చదువుతున్న అంజనీ ప్రసాద్ పాల్గొని జామెట్రికల్ కాన్సెప్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. దానిని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులు పరిశీలించారు. ఆయన ప్రదర్శించిన కాన్సెప్ట్ను జిల్లా స్థాయిలో ఎంపిక చేశారు. ఈ సందర్భంగా రెండవ ప్రైజ్ ను అందజేశారు. జిల్లా స్థాయిలో రెండవ స్థానం నిలవడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్, విజయలక్ష్మి గైడ్ టీచర్ అరవింద్ కుమార్ ఆయనను అభినందించారు.

# బాధిత కుటుంబానికి ఓదార్పు

బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని గూడెం గ్రామానికి చెందిన గూడెల్లి కిష్టయ్య ఇటీవల మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ పరామర్శలో నాయకులు బైర సంతోష్,పులి రమేష్,గూడెల్లి



శ్రీకాంత్,మల్లయ్య,రాజు, రమేష్,సుధాకర్ తదితరులు ఉన్నారు.

# జిల్లా స్థాయి ఇన్స్పైర్ మరియు వైజ్ఞానిక ప్రదర్శన విజేతలు



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...విద్యార్థులు తన సృజనాత్మకతను పదును పెట్టె విజ్ఞాన ప్రదర్శనలు 29, 30వ తేదీలలో వెస్లీ ఉన్నత పాఠశాల వేదిక అయింది.జిల్లా స్థాయి ప్రేరణ కు 36 పాఠశాలల నుండి విద్యార్థులు ఎగ్జిబిట్స్ ను ప్రదర్శించగా రాష్ట్రస్థాయికి నాలుగు(4) ఎగ్జిబిట్స్ ఎంపికయ్యాయి అందులో 1. దుంపలసిరి బంగారు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాసాయిపేట్, స్వయంచాలక నీటిపారుదల రోబో 2. కుమ్మరి మధు జడ్.పి.హెచ్.ఎస్ కాగజ్ మద్దూర్ నర్సాపూర్, సౌర శక్తితో నడిచే అల్ట్రాసోనిక్ ఎనిమల్ రిపేల్లర్ 3. చిన్నం సంజన శ్రీ తెలంగాణ స్టేట్ వెల్ఫేర్ రెసిడెన్సి స్కూల్ గాంధీనగర్, మెదక్, బహుళార్థక చేతి కర్ర 4. సారా సంజన గీతా హై స్కూల్ మంభోజిపల్లి, రైతులకు భద్రతా పరికరం . 2024 -25 వ సంవత్సరంనకు గాను సంబంధిత బాల వైజ్ఞానిక పోటీలో ప్రధాన అంశంగా సుస్థిర భవిష్యత్తు కోసం శాస్త్ర సాంకేతికతలో ఏడు ఉప అంశాలలో జూనియర్ మరియు సీనియర్ విభాగాలలో మొత్తం 375 ప్రదర్శనలు ప్రదర్శించబడ్డాయి. ఇందులో ప్రతి ఉపఅంశము నుండి ప్రథమ స్థాయిలో నిలిచిన ఏడుగురు సీనియర్ మరియు జూనియర్ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీకి ఎంపిక అయినారు. అందులో విపత్తుల నిర్వహణ ఉపఅంశంలో సీనియర్ విభాగం నుండి ప్రథమ స్థానంలో ఏ శివ చైతన్య జడ్పిహెచ్ఎస్ చీకోడ్ లింగాయపల్లి బహుళ ప్రయోజన జెసిబి ద్వితీయ స్థానంలో మీ జీవిత పటేల్ సిద్ధార్థ హై స్కూల్ మెదక్ స్వయంచాలక బాంబు శోధన యంత్రం తృతీయ స్థానంలో ఎం శ్రీధర్ జడ్.పి.హెచ్.ఎస్ మాచవరం అగ్నిశోదక గంటిక యంత్రం జూనియర్ విభాగము నుండి ప్రథ మ స్థానంలో వి యశశ్రీ విష్ణు హై స్కూల్ నర్సాపూర్ అగ్నిపర్వత విస్పోటనం ద్వితీయ స్థానంలో ఎం సంగమేశ్వర్ యుపిఎస్ వెంకట్రావుపేట అల్లాదుర్గ్ ఆరబెట్టు ప్రదేశం







తృతీయస్థానంలో కే రేశ్వంత్ బాలుర మెదక్ స్వయంచాలక అగ్నిమాపక యంత్రం , ఆహారం ఆరోగ్యం పరిశుభ్రత అనే ఉప అంశములో సీనియర్ విభాగం నుండిప్రథమ స్థానంలో పి అంజనా శ్రీ గీత హై స్కూల్, మంభోజిపల్లి ఆహారం శోధించే పరికరం ద్వితీయ స్థానంలో ఆసీమ జిశాన్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల మెదక్ గోధుమ గడ్డితో రోగనిరోధకత తృతీయ స్థానంలో ఏం మనోహరి సిద్ధార్థ గ్రామీణ హై స్కూల్ మాచవరం పర్యావరణహిత శానిటరీ ప్యాడ్స్ జూనియర్ విభాగము నుండిప్రథమ స్థానంలో పి చైతన్య జడ్పిహెచ్ఎస్ శంకరంపేట్ జలనేతి యోగ ప్రక్రియ ద్వితీయ స్థానంలో అన్వర్ ఖాన్ అక్షయ ప్రాథమికోన్నత పాఠశాల తూప్రాన్ సాంప్రదాయ పద్ధతుల్లో ఆహార సంరక్షణ తృతీయ స్థానంలో ఎన్ హర్షవర్ధన్ జెడ్పిహెచ్ఎస్ యూసుఫ్ పేట పాపన్నపేట ఆహార అలవాట్లు నాడు నేడు , గణిత నమూనాలు మరియు గణన ఆలోచనలి అనే ఉప అంశంలో సీనియర్ విభాగం నుండిప్రథమ స్థానంలో జె శ్రీకర్ సిద్ధార్థ గ్రామీణ హై స్కూల్ మాచవరం టాన్జెంట్స్ నిర్మాణం ద్వితీయ స్థానంలో నేహా గీత హై స్కూల్ నర్సాపూర్ త్రికోణమితి పార్క్ తృతీయ స్థానంలో సుజాత జడ్పీహెచ్ఎస్ రైలాపూర్ ద్విమితీయ, త్రిమితీయ ఆకారాలు జూనియర్ విభాగము నుండి ప్రథమ స్థానంలో ఆసిఫా ఫాతిమా గీత హై స్కూల్ తూప్రాన్ సరూప త్రిభుజాలు ద్వితీయ స్థానంలో పి అంజనీ ప్రసాద్ టీజీఎమ్ఎస్ కోమటిపల్లి జామితీయ భావనలు తృతీయ స్థానంలో ఎస్ ప్రనిష్ సిద్ధార్థ హై స్కూల్ మెదక్ ద్విమితీయ త్రిమితీయ ఆకారాలు , సహజ వ్యవసాయం అనే ఉప అంశంలో సీనియర్ విభాగం నుండి ప్రథమ స్థానంలో సిహెచ్ మహేశ్వరి వెస్లీ హై స్కూల్ సేంద్రీయ వ్యవసాయంద్వితీయ స్థానంలో ఎం ఆదిత్ ఆర్యన్ సిద్ధార్థ గ్రామీణ హై స్కూల్ మాచవరం ఆధునిక నాటు యంత్రం తృతీయ స్థానంలో ఎం సహస్ర గీత హై స్కూల్ మెదక్ ఫెర్మికల్చర్ ఫార్మింగ్జూనియర్ విభాగము నుండి ప్రథమ స్థానంలో శశి ప్రియ ప్రాథమికోన్నత పాఠశాల శివాయిపల్లి సేంద్రియ వ్యవసాయం ద్వితీయ స్థానంలో సిహెచ్ ఎలేందర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాగసానిపల్లి వడ్లు ఆరబెట్టి యంత్రం తృతీయ స్థానంలో ఏ సహస్ర రెడ్డి వివేక విద్యాలయం రామాయంపేట మంకీ గన్, వనరుల నిర్వహణలి అనే ఉప అంశంలో సీనియర్ విభాగం నుండి ప్రథమ స్థానంలో జి ఐశ్వర్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టేక్మాల్ అంతరిస్తున్న జంతుజాల పరిరక్షణ ద్వితీయ స్థానంలో నివాస్ నాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మిర్జాపల్లి శంకరంపేట్ ఆర్ విత్తన రోబేటర్ తృతీయ స్థానంలో కే సాయికుమార్ హవేలీ ఘన్పూర్ సౌరశోధన వ్యవస్థ జూనియర్ విభాగము నుండిప్రథమ స్థానంలో యుమెన్ గీత హై స్కూల్ బయో ప్లాస్టిక్ ద్వితీయ స్థానంలో వెంకట సాయి గీత హై స్కూల్ మెదక్ కాలుష్య నివారణ తృతీయ స్థానంలో వేణుగోపాల్ ప్రాథమికోన్నత పాఠశాల పైతర కొల్చారం సౌర పలకలతో ఎలక్ట్రిక్ వాహనం , రవాణా మరియు కమ్యూనికేషన్లి అనే ఉప అంశం లో సీనియర్ విభాగం నుండి ప్రథమ స్థానంలో భాను ప్రకాష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజు పల్లి రోడ్డు ప్రమాద నివారణ ద్వితీయ



స్థానంలో గంగోత్రి గీతా హై స్కూల్, మంభోజిపల్లి సెన్సార్ ఆధారిత స్కూల్ బస్సు తృతీయ స్థానంలో వి దీపిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్నగన్పూర్ కొల్చారం రవాణా వ్యవస్థ జూనియర్ విభాగము నుండిప్రథమ స్థానంలో తాళహ గీతా హై స్కూల్ మంబోజి పల్లి విద్యుత్ స్తంభాల వద్ద విద్యుత్ ఘాత నివారణ ద్వితీయ స్థానంలో బి మహేష్ కుమార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎలకుర్తి ఆధునిక వ్యవసాయ పద్ధతి తృతీయ స్థానంలో డి సిరి చందన వివేక విద్యాలయం రామాయంపేట చంద్రయాన్ 3 , వ్యర్థాల నిర్వహణ అనే ఉప అంశంలో సీనియర్ విభాగం నుండి ప్రథమ స్థానంలో ఏ అక్షయ్ సిద్ధార్థ గ్రామీణ హై స్కూల్ మాచవరం అంతరిక్ష శకలాల



నిర్మూలన ద్వితీయ స్థానంలో ఎన్ శ్రీకాంత్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చికోడ్ లింగాయపల్లి ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహన తృతీయ స్థానంలో డి ఐశ్వర్య రత్నం టెక్నో స్కూల్ మెదక్ ఆధునిక నీటిపారుదల పరిష్కారం జూనియర్ విభాగము నుండి ప్రథమ స్థానంలో ఎం నిశ్విత అక్షర ప్రాథమికోన్నత పాఠశాల తూప్రాన్ పొడి పునర్వినియోగ కళ ద్వితీయ స్థానంలో కే సంతోష్ జిల్లా పరిషత్ కాగజ్ మద్దూర్ నర్సాపూర్ కంపెనీల నుండి కార్బన్ సంగ్రహణ తృతీయ స్థానంలో పి శివరాజు హవేలీ ఘన్పూర్ ఫ్లైఓవర్ కింద స్థల వినియోగం, నిలిచారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కూడా ఎగ్జిబిట్స్ ను ప్రదర్శించారు అందులోప్రథమ బహుమతి ఎం రజిత స్కూల్ అసిస్టెంట్ భౌతిక శాస్త్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామాయిపల్లి స్మార్ట్ కప్ పొందారు. అదేవిధంగా స్థిరమైన భవిష్యత్తు మరియు ఆరోగ్యం కోసం చిరుధాన్యాలు అనే అంశంపై సెమినార్ నిర్వహించడం జరిగింది ఈ సెమినార్ లో ప్రథమ స్థానంలో శృతి నక్షత్ర గవర్నమెంట్ న్యూ హై స్కూల్ మెదక్, ద్వితీయ స్థానంలో జియా తబస్సుమ్, ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాల మెదకృతీయ స్థానంలో వాగ్దేవి గీత ఉన్నత పాఠశాల మంభోజిపల్లి మెదక్ నిలిచారు

## మాలల సింహగర్జన విజయవంతం చేయాలి

### - మాల మహానాడు మండల అధ్యక్షుడు బొప్ప నాగయ్య



మద్దూర్/మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నేడు హైదరాబాదులో జరిగే మాలల సింహ గర్జన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాల మహానాడు మండల అధ్యక్షులు బొప్ప నాగయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ చేస్తున్న కుట్రలను దేశ ప్రజలు గమనిస్తున్నారన్నారు. వర్గీకరణ పేరుతో దళితుల మధ్య చిచ్చుపెట్టి బిజెపి ఓటు బ్యాంకు రాజకీయం చేస్తుందన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల ఐక్యతను డిసెంబర్ 1న జరిగే బహిరంగ సభ ద్వారా చూపించాలన్నారు. ఈ బహిరంగ సభకు మండల వ్యాప్తంగా భారీ సంఖ్యలో తరలివచ్చి సింహ గర్జన సభను విజయవంతం చేయాలని కోరారు.

## మద్దూర్ రామాలయంలో ప్రత్యేక పూజలు



మద్దూరు మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రంలోని రామాలయంలో అర్చకులు పానుగంటి తిరుపతయ్య ఆధ్వర్యంలో కార్తిక మాసం ముగింపు సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు వ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో కార్తీకమాసం %శ్రీ% ముగింపు సందర్భంగా అర్చనలు అభిషేకాలు సీతారామ చంద్రులకు ఆంజనేయస్వామికి అభిషేకాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజల తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరులో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు

### - రైతు పండుగ,రైతు మహా సభ తరలి వెళ్లిన రైతులు

### - రైతు వేదికలో రైతు పండుగ కార్యక్రమాన్ని వీక్షించిన రైతులు



గజ్వేల్ మేజర్ న్యూస్:మహబూబ్ నగర్ జిల్లా ఆమిస్తాపూర్ లో రైతు పండుగ – రైతు సదస్సు,కార్యక్రమానికి గజ్వేల్ మండలం లోని వివిధ గ్రామాల నుంచి 50 మంది రైతులు ఉదయం 9 గంటలకు గజ్వేల్ ఐఓసి కార్యాలయం నుంచి కేటాయించిన ఆర్టీసి బస్సులో బయలు దేరి వేల్లడం జరిగింది. అలాగే తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు పండుగ సందర్భంగా మహబూబ్ నగర్ లో జరిగే బహిరంగ సభకు టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో రైతులు తరలి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ములుగు మండల అధ్యక్షులు గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. అందులో భాగంగా రాష్ట్ర ముఖ్య మంత్రి, శ్రేవంత్ రేడ్డి సన్న వడ్లకు, రూ. 500 బోనస్, రైతు రుణ మాఫీ, ఇతర రైతు సంక్షేమ పథకాల పై రైతులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ ప్రత్యక్ష ప్రసారం గజ్వేల్ లోని రైతువేదికలో వీడియో కాన్ఫరేన్స్ ద్వార సాయంత్రం 4గంటలకు వీక్షించడానికి అధికారులు అన్ని ఎర్పాట్లు చేశారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాధిక గజ్వేల్ రైతు వేధిక ప్రత్యక్ష ప్రసార కార్యక్రమానికి హజరై వీక్షించారు. అలాగే గజ్వేల్ మండల రైతులు గజ్వేల్ రైతువేధికలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో పాల్గొని ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నర్సింహ రేడ్డి, కరుణాకర్ రేడ్డి, యాదయ్య, ములుగు మండల జనరల్ సెక్రెటరీ ముద్దం ప్రవీణ్ రెడ్డి, ములుగు మండల మైనారిటీ అధ్యక్షులు నయీమోద్దీన్, తిగుల్ తాజా మాజీ సర్పంచ్ కప్పరా భాను ప్రకాష్ రావు, నాయకులు రాజు, మల్లేష్, బాబు, భూపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, భద్రయ్య,గజ్వేల్ ఎడిఎ బాబు నాయక్ ,ఎడిఎ దుబ్బాక మల్లయ్య, ఎఓ నాగరాజు, ఎఈఓ లు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల బిడ్డగా రెవిన్యూ డివిజన్ కోసం కృషి చేస్తా : జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి

### జేఏసీ ఆధ్వర్యంలో ప్రజాసంకల్ప దీక్ష విజయవంతం

చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల న్యూస్ : పదవులతో సంబంధం లేకుండా ఈ ప్రాంత బిడ్డగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం లోపబుయిష్టంగా అశాస్త్రీయంగా చేర్యాల ప్రాంతాన్ని చిందరవందర చేయడం వల్ల ఏర్పడిన నష్టాన్ని సరిచేస్తూ చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయడానికి ఈ ప్రాంత బిడ్డగా తన వంతు కృషిని తప్పకుండా చేస్తానని ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి ని ఒప్పించి మెప్పించి చేర్యాల డివిజన్ తీసుకొచ్చి చేర్యాల ప్రాంత ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్ష కళ ను నెరవేర్చడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. చేర్యాల ప్రాంతానికి ఎంతో ఘన చరిత్ర ఉందని, అలాంటి చరిత్ర మరుగున పడిపోవడానికి ముఖ్య కారణం డీ లిమిటేషన్ లో నియోజకవర్గాన్ని విచ్చిన్నం కావడానికి ప్రధాన కారణం అప్పటి ఎమ్మెల్యే పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎంపీ వినోద్ కుమార్ వీరిద్దరూ డి లిమిటేషన్ కమిటీలో రాష్ట్రం నుండి సభ్యులుగా ఉండి వారి స్వార్థ రాజకీయం కోసం ఈ నియోజకవర్గాన్ని ముక్కలుగా చేసి ఈ ప్రాంత అభివృద్ధి కాకుండా అడ్డుకున్న చరిత్ర వారిదని అన్నారు. కొత్తగా ఏర్పడిన జిల్లాలలో చేర్యాల, కొమరవెల్లి, మద్దూరు, దూల్మిట్ట ప్రాంతాలను సిద్దిపేటలో కలుపుకొని హరీష్ రావు ఇక్కడి సంపదను, నీళ్లను, నిధులను తన ప్రాంతానికి ఎత్తుకెళ్లారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేర్యాలను డివిజన్ ఏర్పాటు చేయాలని అనేక ఉద్యమాలు చేశామన్నారు. ఎన్నికలకు ముందు జనగామ లో జరిగిన బహిరంగ సభలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేర్యాల డివిజన్ ప్రస్తావన తీసుకువచ్చారని కచ్చితంగా రానున్న రోజుల్లో సబ్బండ వర్గాల మద్దతుతో చేర్యాల డివిజన్ తోపాటు నియోజకవర్గ ఏర్పాటుకు కృషి చేస్తానని మాట ఇచ్చారు. 8 సంవత్సరాలు ఈ ప్రాంతం నుండి ఎమ్మెల్సీ గా ఉన్న పల్ల రాజేశ్వర్ రెడ్డి నాది ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితంగా ఉన్న వ్యక్తిగా ఈ ప్రాంత ప్రజల ఉద్యమం పట్ల రెవెన్యూ డివిజన్ అంశం పట్ల ఏనాడు పట్టించుకోని నేటి ఎమ్మెల్యే నేడు రెవెన్యూ డివిజన్ విషయంలో ము చిలక పలుకులు పలుకుతున్నారని నీ మాటలు చూస్తే ఈ ప్రాంత ప్రజలను అవమానపరిచినట్లేనని పల్లా, ముత్తిరెడ్డి ఈ ప్రాంతం వారైతే ఎప్పుడో డివిజన్ తీసుకొచ్చేవారని ప్రాంతీయతరులు కాబట్టే ఈ ప్రాంత వింత విచ్చిన్నమైనా మౌనంగానే ఉండి చీరాల ప్రాంతానికి ద్రోహం చేశారని విమర్శించారు. ఈ ప్రజా సంకల్ప దీక్షకు అధ్యక్షత వహించిన డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ మాట్లాడుతూ.. సాధన అంశము



రెవెన్యూ డివిజన్ సాధన అంశం కాకుండా రాజకీయ నినాదం కాకుండా ప్రజల నినాదమని ప్రభుత్వానికి తెలియజేయడానికే ప్రజాసంకల్ప దీక్ష ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో ఇదే పట్టుదల తోటి డివిజన్ వచ్చేంతవరకు జేఏసీ ఇచ్చిన ప్రతి పిలుపుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ గిరికొండల్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా-వెంకట చారి, పుర్మ ఆగం రెడ్డి, కామిడి జీవన్ రెడ్డి, అందె అశోక్, అందె బీరయ్య, దాసరి కళావతి, కొమ్ము నర్సింగరావు, చింతా భూమేశ్వర్, మెరుగు కృష్ణ, కొమ్ము రవి, కోల సాయిలు, మల్లిగారి యాదయ్య, బుట్టి సత్యనారాయణ,మెరుగు శ్రీనివాస్, మేక మల్లేశం, చెరుకు రమణారెడ్డి, చేటుకూరి కమలాకర్, ఎస్ వీ శ్రీకాంత్, బస్వగళ్ళ సిద్దయ్య, ఆడెపు చంద్రయ్య, సుందరగిరి భాస్కర్, పాకాల వెంకన్న, రామడుగు బాల్ రాజు, సీ. హేచ్ కృష్ణాజీ, ఆది శ్రీనివాస్, పందిళ్ల నరసయ్య, టివి నారాయణ, చందా శ్రీకాంత్, బుట్టి భిక్షపతి, ముంజే మల్లేశం, మంచాల చిరంజీవులు, గద్దల మహేందర్, ఈరి భూమయ్య, అందె నాని బాబు, ఎండీ. జహిరద్దీన్, అంబటి అంజయ్య, అవుశర్ల యాదయ్య, దాసరి శ్రీకాంత్, రామగళ్ల నరేష్, పాల లక్ష్మి నారాయణ, పాకాల ఇసాక్, వంగ జయ, తోళ్ల రాజేశ్వరి, సందిటి లక్ష్మి, రేకులపల్లి విజయ, చల్ల లత రెడ్డి, లలిత, ఎండి రేష్మ, పిల్లిచెవిటి లింగం, ఆడెపు నరేందర్, తుమ్మలపల్లి లీల సంజీవులు, ముస్త్యాల తార-యాదగిరి, పందిళ్ల నర్సయ్య, జంగిలి యాదగిరి, తాళ్లపల్లి రమేష్, పిల్లి చంద్రం, టీవీ నారాయణ, కరెడ్ల రఘుపతి రెడ్డి, కత్తుల భాస్కర్ రెడ్డి, వలబోజు నర్సింహా చారి, శ్రీరామల్లేశం,పోతుగంటి ప్రసాద్, సనవాల ప్రసాద్, ఆరుట్ల వినిత్, మిట్టపల్లి నర్సిరెడ్డి, బండి శ్రీనివాస్, బత్తిని నర్సింహులు, బైరగోని భాను, బండారి కనకయ్య, వంగ కృష్ణా రెడ్డి, కర్క తిరుపతి రెడ్డి, సింగపాక కుమార్, కాశెట్టి ఉపేందర్, ఆరే సాయిలు, సూర సంపత్, ఎండి .ముకీం, బడేమియా, మల్లిగారి నర్సింహులు, పచ్చిమడ్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల సందర్శన



బెజ్జంకి,సూర్యన్యూస్: విద్యార్థులకు శుచి,శుభ్రత పాటిస్తూ నాణ్యమైన భోజనం అందించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ అన్నారు.మండల పరిధిలోని బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డితో కలిసి శనివారం సందర్శించారు.నీటి సౌకర్యం,వంటగది,స్టోర్ రూంలను పరిశీలించారు.నిత్యావసర సరుకుల విషయంలో నాణ్యత పాటించాలని,నాణ్యత లోపించిన సరుకులను వాడవద్దని ఒగ్గు దామోదర్ ఉపాధ్యాయులకు సూచించారు.విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.కార్యక్రమంలో నాయకులు పోతిరెడ్డి మధుసూదన్ రెడ్డి,జనగాం శంకర్,బైర సంతోష్,జెల్ల ప్రభాకర్,గుండా అమరేందర్ రెడ్డి,శీలం నర్సయ్య,బుర్ర తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## దళితులు అభివృద్ధివైపు ప్రయాణించాలి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ విజయలక్ష్మి




రామాయంపేట మేజర్ న్యూస్ నిజాంపేట: మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో శనివారం రోజున దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ విజయలక్ష్మి హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కులము అనే పేరుతో వివక్ష అంటరని తనం రాజ్యమేలుతుందని రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం మానవులంతా సమానమేనని అన్నారు. ప్రకృతి అందరికీ సమాన గాలి సమాన నీడ సమాన వెలుతురు ఇస్తుందని, మనుషుల మధ్యనే వ్యత్యాసాలు ఉన్నాయని తెలిపారు. ఎస్సీలమని చిన్నచూపు చూసిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. దళితులు అభివృద్ధిలో ఎదగాలన్నారు.ఎస్సీ కార్పొరేషన్ ద్వారాదళిత కుటుంబాలకు మూడు ఎకరాల భూమి ఉంటే బోరు మోటారు కరెంటు కనెక్షన్ ఇస్తుందని తెలిపారు. అలాగే గ్రామాలలో యువత స్కిల్ డెవలప్మెంట్ వైపు ప్రయాణించాలని తెలిపారు. మహిళలకు కుట్టు మిషన్ల శిక్షణ, యువతకు ఫ్రీ డ్రైవింగ్ శిక్షణ ఇస్తున్నమని తెలిపారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా విధానం విదేశీ విద్య కొరకు 25 లక్షల రూపాయల వరకు ఫ్రీ రియంబర్ ఉంటుందని తెలిపారు. కులాంతర వివాహాలకు కార్పొరేషన్ ద్వారా రెండు లక్షల 50 వేల రూపాయలు అందిస్తామని తెలిపారు. ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ పై ఆన్లైన్ మోసాలపై చెడు అలవాట్లకు దూరం నుండి చదువుపై శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ గిరిధర్ ప్రీతి, గ్రామ కార్యదర్శి మమత,(%ణదీఖీ%) జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్, వార్డెన్ శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది గ్రామస్తులు శ్రీనివాస్ రాజు, రాజ్యం సాయిలు నర్సింలు ఎల్లయ్య జలంధర్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులుగా స్వీకరించి రిజర్వేషన్ల కోసమే హిందువులుగా

### -రాష్ట్ర సంపర్క ప్రముక్ కస్తూరి భూమి రెడ్డి

చిన్న కోడూరు, మేజర్ న్యూస్ : కొందరు వ్యక్తులు క్రైస్తవం స్వీకరించి దానిని అనుసరిస్తూ కేవలం ఉద్యోగా రిజర్వేషన్ల కోసం హిందువులుగా చెప్పుకోవడం వలన నిజమైన ఎస్సీ, ఎస్టీ, బీసీ,ఓసి,లకు సంబంధించిన హిందువులు వారి యొక్క రిజర్వేషన్లను కోల్పోతున్నారని రాష్ట్ర సంపర్క ప్రముఖ కస్తూరి భూమి రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో హిందూ వాహిని మండల అధ్యక్షులు ఐలయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎవరైనా క్రైస్తవ మతాన్ని పాటిస్తూ హిందువుల యొక్క రిజర్వేషన్ ఫలితాలను అనుభవిస్తున్న, వారిని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు చట్ట విరుద్ధమని తెలియజేస్తూ ఇలాంటి సంఘటనలు ఎక్కడ జరిగిన వాటీని చట్టం దృష్టికి తీసుకెళ్లాలని మండల సమావేశంలో దిశా నిర్దేశం చేయడం జరిగిందన్నారు. సమావేశం అనంతరం రిజర్వేషన్



విషయమై తహశీల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పన్యాల మహేందర్ రెడ్డి, జిల్లా అడ్వకేట్ సహ ప్రముక్ మధుసూదన్ రెడ్డి, మండల నాయకులు ఏ.రాజిరెడ్డి, పిట్ల పర్శరాములు, శంకర్ బాబు, రాజశేఖర్ రెడ్డి, సంతోష్ యాదవ్, చంద్రబాబు,సాయికృష్ణ ,పోచయ్య, రామచంద్రం, లింగం, లక్ష్మణ్, సాయికిరణ్, అరుణ్, సంపత్ పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

నా క్లయింట్ M/s వండర్ హొమ్ ఫైనాన్స్ లిమిటెడ్ సంగారెడ్డి బ్రాంచ్, సంగారెడ్డి జిల్లా దాని బ్రాంచ్ మేనేజర్ శ్రీ ప్రాతినిధ్యం వహిస్తున్నారని సామాన్య ప్రజలకు ఇందుమూలంగా తెలియజేస్తున్నాము. జి. దుర్గా ప్రసాద్ స్వీయ నిర్మాణ రుణాన్ని శ్రీ వడ్డే నగేష్ S/o వడ్డే సత్యనారాయణ Occ: ప్రైవేట్ ఉద్యోగి R/o. H.No. 1-74, ఇంద్రేశం గ్రామం, పటాన్చెరు మండలం, సంగారెడ్డి జిల్లా కి ఆర్థిక సాయం చేస్తున్నారు. నా క్లయింట్ ఇంటి నిర్మాణానికి ఆస్తిని తనఖాగా ఉంచిన H.No.1-67/2 అసెస్మెంట్ నెం.113 పరిధి 284 చదరపు గజాల విస్తీర్ణం 760 చదరపు అడుగుల పైకప్పు ఇంద్రేశం వద్ద ఉంది ACC షీట్లతో కప్పబడిన పై కప్పు పటాన్చెరు మండలం, సంగారెడ్డి జిల్లాకు చెందిన శ్రీ వడ్డే నగేష్ S/o వడ్డే సత్యనారాయణకు చెందిన ఇంద్రేష్ గ్రామం గ్రామ పంచాయతీలో ఉంది మరియు సరిహద్దు ఉత్తరం: హౌస్ ఆఫ్ వడ్డే సబిత, దక్షిణం: GP రోడ్, తూర్పు: GP రోడ్, పశ్చిమం: GP రోడ్. పైన పేర్కొన్న ఆస్తిపై ఎవరికైనా ఏవైనా అభ్యంతరాలు లేదా క్లెయిమ్లు లేదా ఏదైనా హక్కు లేదా టైటిల్ లేదా ఆసక్తి ఉన్నట్లయితే, ఈ నోటీసు తేదీ నుండి 7 రోజులలోపు సంబంధిత సహాయక పత్రాలతో కింద సంతకం చేసిన వారిని సంప్రదించవచ్చు, లేకుంటే నా క్లయింట్ ఆస్తిని తనఖాతో కొనసాగిస్తారు. నా ఖాతాదారులకు అనుకూలంగా ఉంటుంది మరియు నా క్లయింట్కు అనుకూలంగా తనఖాని అమలు చేసిన తర్వాత ఎటువంటి అభ్యంతరాలు లేదా దావాలు స్వీకరించబడవు.

**యం. సునీల్ కుమార్**, అడ్వకేట్,
ఇం.నం.4-8-120, మంజీర నగర్,
సంగారెడ్డి, సెల్: 9440478838,
8008949072

# డిసెంబర్ 7 నుండి సీఎం కప్ క్రీడా పోటీలు

## - మూడు దశల్లో సీఎం కప్ క్రీడా పోటీలు. - క్రీడా పోటీలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేయాలి.



సంగారెడ్డి మేజా న్యూస్ ప్రతినిధి...డిసెంబర్ 7వ తేదీ నుండి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించి ఉన్నారు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. శనివారం కలెక్టరేట్లో సీఎం కప్ క్రీడా పోటీలపై మండల ప్రత్యేకాధికారులు , వివిధ స్పోర్ట్స్ కమిటీలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. డిసెంబర్ 7, 8 తేదీలలో గ్రామస్థాయిలో సీఎం కప్ పోటీలు , డిసెంబర్ 10 నుండి 12 వరకు మండల స్థాయిలో, 16వ తేదీ నుండి 21 వరకు జిల్లాస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. షెడ్యూల్ ప్రకారం నిష్పక్షిక వాతావరణం లో జిల్లాస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి వివిధ శాఖల అధికారులు కలెక్టర్ ఆదేశించారు. గ్రామ స్థాయి ,మండల,మునిసిపల్ , జిల్లా లో జరిగే పోటీలకు విస్తృత ప్రచారం చేయాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు .మండలంలోని యువజన సంఘాలు మహిళా సంఘాలు సభ్యులను క్రీడా పోటీల్లో భాగస్వాములను చేయాలన్నారు. అంగన్వాడి టీచర్లు ఏఎన్ఎంలు మహిళా ఆటగాళ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజా ప్రతినిధులను, క్రీడా పోటీలకు ఆహ్వానించాలని సూచించారు. క్రీడా పోటీలకు అవసరమైన అన్ని సౌకర్యాలు మండల గ్రామస్థాయిలో కల్పించాలని క్రీడా ప్రాంగణంలో తాగునీటి వసతి, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి గుర్తింపు వచ్చేలా క్రీడా పోటీలు



నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,డి ఆర్ ఓ పద్మజ రాణి ,జిల్లా యువజన,మరియు క్రీడా శాఖాధికారి ఏం. ఖాసీం బేగ్ , సంబంధితశాఖల అధికారులు పాల్గొన్నారు

# పుల్లూరులో ఉచిత కంటి పరీక్ష శిబిరం



సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్: మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు సురభి మెడికల్ కళాశాల మిట్టపల్లి వారి ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సురభి హాస్పిటల్ పిఆర్ఓ పరశురాములు మాట్లాడుతూ గ్రామంలోని సుమారు 250 మందికి కంటి పరీక్షలు నిర్వహించామన్నారు. వారిలో ఆపరేషన్ అవసరం ఉన్నవారికి హాస్పిటల్ కి రిఫర్ చేసి కంటి ఆపరేషన్లు ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా చిన్న చిన్న కంటి సమస్యలు ఉన్నవారికి కంటి పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సురభి హాస్పిటల్ మేనేజ్మెంట్ వెంకటేశ్వరరావు, మార్కెటింగ్ ఇంచార్జ్ పి రాజు, హాస్పిటల్ సిబ్బంది వినయ్, నాగరాజు, రాజు, పుల్లూరు గ్రామ నాయకులు గడ్డం తిరుపతిరెడ్డి,ఒగ్గు మురళి, శ్రీనివాస్ రెడ్డి, గరిపల్లి వెంకట్,కుంచం వెంకట్, నరేష్ గౌడ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు చింతమడక విద్యార్థులు



సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు చింతమడక విద్యార్థులు ఎంపికైనట్లు చింతమడక జెడ్పిహెచ్ఎస్ స్కూల్ హెచ్ఎం కొత్త రాజిరెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.... సిద్దిపేట డిగ్రీకాలేజ్ గ్రౌండ్ లో జరిగిన జిల్లా అథ్లెటిక్స్ ఎంపిక పోటీల్లో తమ స్కూల్ లో 6వ తరగతి చదువుతున్న పిట్ల రిషి కుమార్ లాంగ్ జంప్, కిడ్స్ జవలియన్ త్రో లో ప్రథమ స్థానం, ఆరో తరగతి చెందిన చెరుకు సాత్విక జావలి న్ త్రో లో ప్రథమ స్థానం సాధించి డిసెంబర్ 1న మంచిర్యాల లో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను, ఫిజికల్ డైరెక్టర్ వెంకటస్వామి ని అభినందించారు. స్టూడెంట్స్ ను టీచర్లు బాలరాజ్, అజీజ్, సత్తయ్య, రాందాస్, రాజు, రామ్ రెడ్డి, శ్రీహరి తదితరులు అభినందించారు.

# రైతు పండగ సభకు భారీగా వెళ్లిన నాయకులు

## ఆవుల రాజిరెడ్డి పిలుపుమేరకు. మండల అధ్యక్షులు మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో

కొల్చారం మేజర్ న్యూస్ : కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోమహబూబ్ నగర్ లో జరిగే రైతు పండగ సభకు భారీ సంఖ్యలో రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బయలుదేరి వెళ్లడం జరిగింది శనివారం సీఎం ప్రసంగించే భారీ బహిరంగ సభకు ఈ సభ నాంది పలికింది. పంట రుణాల మాఫీతో సహా బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవడంలో విఫలమైందని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని . దీనికి విరుద్ధంగా, కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేసిందని, తెలంగాణ రికార్డు స్థాయిలో వరి పంటను సాధించింది, ఈ సీజన్లో 66.7 లక్షల ఎకరాల్లో 153 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చింది. రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నారు ప్రతి ఇంటికి ఫ్రీ గా కరెంటు ఇస్తున్నారని ఆర్టీసీలో స్త్రీలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నారని ఇక ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి రైతుల పట్ల మంచి నిర్ణయం తీసుకుంటారని వరి ధాన్యం కొనుగోలు ప్రభుత్వమే తీసింది అని రైతుల కు తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందని రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసింది సన్న ధాన్యానికి 500 బోనస్ ఇచ్చిందని రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నారని కొల్చారం మండలం అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్



అన్నారు మండల నోడల్ అధికారి బాల్ రెడ్డి కొల్చారం మండల వ్యవసాయ అధికారి శ్వేతా కుమారి మండల ప్రెసిడెంట్ నగున గారి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ భారీ సంఖ్యలో రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆర్టీసీ బస్సులో తరలి వెళ్లారు ఈ కార్యక్రమంలో అల్లు మల్లారెడ్డి. దేవన్న గారి శేఖర్ తుక్కాపూర్ శ్రీశైలం. యాదగిరి. పంతులు సంగమేశ్వర్. మహేశ్వర్ రెడ్డి. బాలరాజు. చిన్న రాయన్న. భద్ర. ప్రభాకర్. చంద్రశేఖర్ రెడ్డి. శ్రీరాములు. నాగం రమేష్. రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైతు పండుగ సదస్సు కాంగ్రెస్ శ్రేణులు



కొండాపూర్ మెజార్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు పండుగ సదస్సుకు మహబూబ్ నగర్ భారీ బహిరంగ సభకు కొండాపూర్ కాంగ్రెస్ శ్రేణులు మండల కేంద్రం నుండి బస్సులో బయలుదేరి వెళ్లారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మొదటి సంవత్సరంలోని రెండు లక్షల ఏకకాలంలో రైతు రుణమాఫీ సన్న వడ్లకు 500 బోనస్ ఇచ్చిందన్నారు పంట పెట్టుబడి సాయం కోసం ఎకరాకు సంవత్సరానికి 7500 త్వరలో అందిస్తుందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందన్నారు రైతు పండుగ సదస్సుకు ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు, మాజీ ఎంపిటిసి నర్సింహారెడ్డి, సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి మాజీ సర్పంచులు వెంకటేశం గౌడ్, జయ రాములు, నర్సింలు మల్లారెడ్డి, జగదీష్ ఆత్మ కమిటీ డైరెక్టర్ శేఖర్ నాయకులు సునీల్ అనిల్ ప్రభుదాస్ , నీరడి ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు రైతులు వెళ్లారు

# విజేతలకు బహుమతులందజేసిన చెంది రెడ్డి నరేందర్ రెడ్డి



సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక జయశంకర్ మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న %జవీ% రేవంత్ రెడ్డి క్రికెట్ కప్ టోర్నీలో భాగంగా శనివారం తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు చెంది రెడ్డి నరేందర్ రెడ్డి టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో మొత్తం 8 జట్లు పోటీ పడగా 4 జట్లు విజయం సాధించి తదుపరి పోటీలకు అర్హత సాధించాయి. ఇందులో నారాయణరావుపేట/చింతమడక జట్లు తలపడగా మొదటగా బ్యాటింగ్ చేసిన నారాయణరావుపేట్10 ఓవర్లలో 143/2 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన చింతమడక జట్టు 7.5 ఓవర్లలోనే కుప్పకూలి నారాయణరావుపేట 137 పరుగుల తేడాతో గెలిచింది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ ప్రణయ్ ను ప్రకటించారు. రెండవ మ్యాచ్.పి ఎల్ ఆర్ పి సీనియర్స్/మేడిపల్లి జట్ల మధ్య జరుగగా మొదటగా బ్యాటింగ్ చేసిన పి ఎల్ ఆర్ పి సీనియర్స్ 10 ఓవర్లలో 105/5 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన మేడిపల్లి జట్టు 10 ఓవర్లలో 55/8 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీనితో పి ఎల్ ఆర్ పి సీనియర్స్ 50 పరుగుల తేడాతో గెలవగా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ రాజును వరించింది. మూడవ మ్యాచ్ మైలారం ఏ టీం/బ్లూ స్టార్ జట్లు తలపడగా మొదటగా బ్యాటింగ్ చేసిన మైలారం ఏ టీం 10 ఓవర్లలో 70/3 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన బ్లూ స్టార్ 10 ఓవర్లలో 42/5 పరుగులు చేసింది. మైలారం ఏ టీం 28 పరుగుల తేడాతో గెలిచింది ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ నవీన్ కుమార్ అందుకున్నారు. నాలుగవ మ్యాచ్. స్కై 11/ఎస్ ఆర్ ఎన్ స్ట్రైకర్స్ జట్ల మధ్య జరుగగా మొదటగా బ్యాటింగ్ చేసిన స్కై 11 10 ఓవర్లలో 52/4 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన ఎస్ ఆర్ ఎన్ స్ట్రైకర్స్ 6.2 ఓవర్లలో 53/2 పరుగులు చేసింది దీనితో ఎస్ ఆర్ ఎన్ స్ట్రైకర్స్ 8 వికెట్ల తేడాతో గెలిచింది. ఈ మ్యాచ్ లో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ హరినాథ్ సొంతం చేసుకున్నారు. ఉత్తమ ప్రతిభ చూపిన క్రీడాకారులకు మ్యాన్ అఫ్ ది మ్యాచ్ ట్రోఫీలను అందించారు చెంది రెడ్డి నరేందర్ రెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని అలాగే మానసిక శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని ఈ టోర్నీలో పాల్గొంటున్న క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో కూడా గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నవీన్ శివ,నరేష్,నగేష్, కళ్యాణ్,పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తేనే గుర్తింపు: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.
### శిక్షణ సివిల్ సర్వీసెస్ అధికారుల వీడ్కోలు సభలో కలెక్టర్



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తేనే అధికారులకు గుర్తింపు వస్తుంది అని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. ఎం సి హెచ్ ఆర్ డి ద్వారా జిల్లాకు వచ్చిన 30 మంది శిక్షణ సివిల్ సర్వీసెస్ అధికారులు జిల్లాలోని వివిధ కొన్ని రోజులుగా ఆరు బృందాలు వారి ఏర్పడి శిక్షణలో పాల్గొన్నారు. వీరి శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా శనివారం సంగారెడ్డి కలెక్టర్ లో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సివిల్ సర్వీసెస్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ట్రైనీ అధికారుల క్షేత్రస్థాయి పర్యటనల అనుభవాలను అర్థం చేసుకోవడం, వాటి ద్వారా జిల్లాలో అవసరమైన మార్పులను ఆవిష్కరించడం ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధి ముఖ్య ప్రాధాన్యతా అంశాలను తెలియజేశారు. వనరుల వినియోగం, సంక్షేమ పథకాల అమలు, గ్రామీణ ,పట్టణాభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. సివిల్ సర్వీసెస్ అధికారులు క్షేత్రస్థాయిలో జరిగే ప్రతి విషయంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ ,అభివృద్ధి పథకాల అమలులో సివిల్ సర్వీసెస్ అధికారులు కీలకపాత్ర వహించాలని సూచించారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే అవకాశం సివిల్ సర్వీసెస్ అధికారులకు దక్కుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దేశాభివృద్ధిలో అధికారులు భాగస్వాములు కావాలని సూచించారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు అధికారులకు కలెక్టర్ వివరించి జిల్లాలో వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని అంగన్వాడి కేంద్రాలు మహిళా శక్తి సంఘాలు సంక్షేమ గురుకుల పాఠశాలను బస్తీ దావకానలు మున్సిపాలిటీ లు, డంప్ యార్డ్ లు వివిధ అంశాలపై శిక్షణ కార్యక్రమంలో భాగంగా సివిల్ సర్వీసెస్ అధికారులు తమ అనుభవాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, పిడి డిఆర్డిఏ జ్యోతి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి అఖిలేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నిరు పేదకు అండగా సాకి బాలలక్ష్మీ ఆనంద్



సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట పట్టణంలోని స్థానిక 37వ వార్డు అంబేద్కర్ నగర్ లో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన తౌంటోళ్ల జ్యోతి ఇల్లు శనివారం ఉదయం అగ్ని ప్రమాదానికి గురి కావడంతో విషయం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించి మంటలను అదుపులోకి తేగలిగారు.ఇంట్లో ఎవరికీ ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు కానీ ఇంట్లోని వస్తువులు దగ్ధమవడంతో జ్యోతి కుటుంబ పోషణార్థం నిత్యావసర వస్తువులు,సామాగ్రి అందించారు స్థానిక కౌన్సిలర్ సాకి బాలలక్ష్మి ఆనంద్.ఈ విషయాన్ని అధికారుల దృష్టికి ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లి లక్ష్మీ కుటుంబానికి అండగా నిలబడతానని తనను ధైర్యంగా ఉండమని హామీ ఇచ్చారు సాకి బాలలక్ష్మీ ఆనంద్.ఈ కార్యక్రమంలో కాలనీ యువత తదితరులు పాల్గొన్నారు.

## బొల్లారం కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న మెదక్ ఎంపీ రఘునందన్ రావు
### సమస్యల పరిష్కారానికి హామీ



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశాన్ని శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.కౌన్సిల్ సమావేశానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. త్రాగునీరు, పారిశుధ్యం వంటి ఐదు అంశాలపై కౌన్సిల్ సభ్యులు అజెండా రూపొందించి తీర్మానాలు చేస్తూ ఆమోదం తెలిపారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ... మున్సిపాలిటీ వ్యాప్తంగా తాగునీటి కొరత లేకుండా చూడాలన్నారు. 2,500 కనెక్షన్ల కొరకు పెట్టుకున్న దరఖాస్తులను పెండింగ్లో ఉంచకుండా వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మంజూరైన నిధులను సంపూర్ణంగా సమస్యల పరిష్కారానికి వినియోగించాలన్నారు. హెచ్ఎమ్ డబ్ల్యూ అధికారులతో రివ్యూ నిర్వహించారు. త్రాగునీటి సరఫరా కొరత లేకుండా చూడాలన్నారు. 75 మాస్టులైట్లకు గాను 50 లైట్లు పనిచేయకపోవడం పై సూచిస్తూ వెంటనే వారం రోజుల వ్యవధిలో అన్ని లైట్లు వెలిగేలా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు.ఈ మేరకు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఎంపీకి పలు విజ్ఞప్తులు చేశారు. ఈఎస్ఐ ఆసుపత్రికి నిర్మాణం, సర్వేనెంబర్ 81 లో ఒక ఎకరం స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్, ఫైర్ స్టేషన్ మంజూరు, జనాభా ప్రాతిపదికను అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటు వంటి అంశాలపై ప్రతిపాదనలను తయారు చేస్తామని తెలిపారు. అభివృద్ధి పనులపై ప్రతిపాదనలు తయారుచేసి అందించాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. మరోసారి జరిగే కౌన్సిల్ సమావేశంలోపు సూచించిన ప్రగతి పనులను అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంగా ముందుకెళ్తూ పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీని చైర్పర్సన్ రోజా బాల్ రెడ్డి, కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, వి.వేణు పాల్ రెడ్డి,పి. సంతోష రెడ్డి, బిజెపి నాయకులు ఆనంద్ కృష్ణారెడ్డి, రవీందర్ రెడ్డి, అధికారుల బృందం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మంగతాయారు, ఆర్వో నర్సింలు, ఏఈ కిష్టయ్య, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు మేనేజర్ మల్లికార్జున్, ఆయా శాఖల అధికారులు సిఐ రవీందర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు అమరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహిస్తాం
### తెలంగాణ పోలీస్ ఫోరం అధ్యక్షులు గుమ్మడి శ్రీశైలం ముదిరాజ్




సిద్దిపేట:మేజర్ న్యూస్: మలిదశ తెలంగాణ ఉద్యమ అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ యొక్క 15వ వర్ధంతిని సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించ తలపెట్టామని తెలంగాణ పోలీస్ ఫోరం అధ్యక్షులు గుమ్మడి శ్రీశైలం ముదిరాజ్ అన్నారు.శనివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో సంఘం నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు.పోలీస్ కిష్టయ్య వర్ధంతి సందర్భంగా సిద్దిపేట అమ–రవీరుల స్థూపం నుండి పురవీధుల గుండా పోలీస్ కిష్టయ్య విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.పోలీస్ కిష్టయ్య కలలు కన్న తెలంగాణ ప్రజా పాలన కాంగ్రెస్ పాలనలో సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పిల్లి నరసింహులు, పలువురు పాల్గొన్నారు.

# ముంపు బాదితులను ఆదుకోవాలి




సంగారెడ్డి మేజర్ న్యూస్ : పెద్ద చెరువు ముంపు బాధితుల జెఏసి చైర్మన్ చిరునామా సత్యనారాయణ ఆధ్వర్యంలో 21వ రోజు నిరసన దీక్ష సందర్బంగా శనివారం సంగారెడ్డి ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మరియు సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆఫీస్ ముట్టడి చేసి వినతిపత్రం ఇచ్చినము. అమీన్ పూర్ పెద్ద చెరువుకి ఎగువన లేదు, దిగువన ఆయకట్టు లేదు కానీ 93.15 ఎకరాలు విస్తీర్ణం 465 ఎకరాలకు ఎగబాకి మా కష్టార్జితంతో 40 సంవత్సరాల క్రితం కొనుకున్న మా 5 వేల కుటుంబంలా ఆస్తులు కబ్జా చేసింది. ఇట్టి చెరువు కి అలుగు తెరచి ప్రభుత్వం వారు 93.15 ఎకరాలకే చెరువు చుట్టూ కట్ట నిర్మించి కట్టడి చేసి మా ఇండ్ల స్థలాలు మాకు దక్కే విధంగా చర్యలు తీసుకోవాలి అని కోరడమైనది. బాధిత కుటుంబలకు హైడ్రా కమీషనర్ శ్రీరంగనాథ్ న్యాయం చెయ్యడానికి ముందుకు రావాలని, ఇంజనీర్ లు చాలా మొండి వైఖరితో గతంలో వారు చేసిన తప్పిదలను కప్పిపుచుకునే విధంగా వ్యవహరించడం చాలా చౌచనీయం. వీరి అవినీతి సామ్రాజ్యంలో సామాన్య నిరుపేద 5000 కుటుంబలా ఆస్తులు చెరువు ముంపు నీటిలో తెలియడుచున్నాయి. ఇట్టి ఇరిగేషన్ వారి మొద్దు నిద్ర వదిలకపోతే ప్రభుత్వం వారు సీఎం రేవంత్ రెడ్డి గారు వీరిపై తగిన చర్యలుతీసుకోవాలి అని డిమాండ్ చేస్తూ, తీవ్రంగా కండిస్తూ బాధితులు ఇరిగేషన్ వారి ఆఫీస్ ముట్టడి కార్యక్రమం లో తీవ్ర నిరసన తెలియచేసి ఇఇ, ఎస్ ఎసయ్యకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అలుగు ఓపెన్ చేసి నీరు బయటకు తీస్తాం అని హామీ ఇవ్వడంతో బాధితులు శాంతించి నిరసన విరమించుకోనారు. ఇట్టి కార్యక్రమంలో జెఏసి. చైర్మన్ చిరునామా సత్యనారాయణ, సంజయ్ కుమార్, పుండారికాక్ష శర్మ, రాంబాబు, సురేష్, పూర్ణ చంద్ర రావు, రామారావు, విజయ్ కుమార్ రెడ్డి, టివి. రావు, సత్య మూర్తి, రంగరాజు, రామకృష్ణ, ఎంఎస్. బాబు సాయిబాబు, ఈశ్వర్ రావు, నాగభూషణరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్పీపై బురదజల్లడం మానుకోవాలి..
### -నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు బోనగిరి ప్రభాకర్



బెజ్జంకి,సూర్యన్యూస్: గురుకులాల్లో బడుగు బలహీన వర్గాల విద్యార్థులను ఉన్నత శిఖరాలను అ ది ంో ఎ ి ా ం చే ల ప్రోత్సాహకమందించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బురద జల్లడం మానుకోవాలని మానకొండూరు నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు బోనగిరి ప్రభాకర్ శనివారం ఒక ప్రకటనలు న ా చి ం చా ర ు. ఎమ్మెల్యేగా ఎన్నికవ్వకముందు ఎందరూ బడుగు బలహీన వర్గాల ్ర వ జ ల క ు , వి ద్యా ర్థు ల క ు ప్రోత్సాహకమందించారో ఎమ్మెల్యే వెల్లడించాలని ప్రభాకర్ కోరారు.గురుకులాల్లో భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతతకు గురవుతున్న సంఘటనలపై ప్రజల దృష్టి మరల్చి ఆర్ఎస్పీపై బురదజల్లడం సమంజసం కాదని..ప్రజా ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్న మీరు గురుకులాల్లో చోటుచేసుకున్న సంఘటనలపై విచారణ చేపట్టి తగిన చర్యలు చేపట్టేల వ్యవహరించాలని ఎమ్మెల్యేను ప్రభాకర్ ప్రకటనలో కోరారు.